# అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ)

## కాకినాడ

## తెలుగు శాఖ

## 2024-25

## అభ్యసన ఫలితాలు

## (COURSE OUTCOMES)

అన్నవరం సత్యవతీ దేవిప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) కాకినాడ

బి.ఏ/బి.కామ్/బిఎస్సి ప్రథమ సంవత్సరం – సి.బి.సి.ఎస్ పాఠ్య ప్రణాళిక-

జనరల్ తెలుగు సెమిస్టర్- 1 కోర్స్-1

సాహితీ సౌరభము

పాఠ్య ప్రణాళిక పీరియడ్ల సంఖ్య: 60

---

అభ్యసన ఫలితాలు

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

**1. తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తించడం ఆదికవి నన్నయ కాలంనాటి భాషా, సంస్కృతులను పరిచయం చేయడం**

**2. జాషువా కాలంనాటి మతపరిస్థితులు, గబ్బిలం కావ్య విశేషాలు తెలియజేయడం ద్వారా సమాజం పట్ల అవగాహన పెంపొందింపజేయడం.**

**3. సంపన్న కుటుంబాలలోని పరిస్థితులు, ప్రేమ, పరువు వంటివి మనిషిని ఎలా నడిపిస్తాయో అవగాహన కల్పించడం, జమీందారీ వ్యవస్థ ఎలా బీటలు వారుతుందో. మన సమాజంలో పెట్టుబడిదారీ బీజాలు ఎలా నాటుకున్నాయో. అర్థం చేసుకోవడంతో పాటు మన పల్లెటూళ్ళు, మానవ సంబంధాలు, ఆస్తి అంతస్తులు వికృత రూపంలో ఎలా సాక్షాత్కరిస్తాయో తెలియజేయడం**

**5. జీవిత చరిత్ర ప్రక్రియను, దాని విశిష్టతను పరిచయం చేయడం.**

**6. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం, వ్యాకరణాంశాల ద్వారా** భాషాసామర్థ్యాన్ని పెంపొందింపజేయడం

అన్నవరం సత్యవతీ దేవిప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) కాకినాడ

బి.ఏ/బి.కామ్/బిఎస్సి ప్రథమ సంవత్సరం – సి.బి.సి.ఎస్ పాఠ్య ప్రణాళిక-

జనరల్ తెలుగు సెమిస్టర్- II కోర్స్-2

సృజనాత్మక రచన

పాఠ్య ప్రణాళిక

---

## అభ్యసన ఫలితాలు

1. తెలుగు సాహిత్య అభ్యాసన ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను, సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చుకోగలరు. విద్యార్థులు భాషాతత్వాన్ని, భాష యొక్క ఆవశ్యకతను, భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తిస్తారు. మనిషి వ్యక్తిగత జీవనానికి, సామాజిక వ్యవస్థ పటిష్టతకు భాష ప్రధానమని తెలుసుకుంటారు. తెలుగుభాషలోని కీలకాంశాలైన వర్ణం, పదం, వాక్యాల ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ వాగ్రూప, లిఖితరూప వ్యక్తీకరణ ద్వారా భాషానైపుణ్యాలను మెరుగుపరచుకోగలరు.

2. అనువాద ఆవశ్యకతను తెలుసుకుంటారు. అనువాద రంగంలో నైపుణ్యం పెరుగుతుంది.

3. సృజన రంగం, ప్రసార మాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరు.

4. భాషానైపుణ్యాలను అలవరచుకోవడంతోపాటు వినియోగించడం నేర్చుకుంటారు. భాషణానైపుణ్యాలను సృజనాత్మక రూపంలో వ్యక్తీకరించగలరు. మంచి వ్యాస రచనా నైపుణ్యాలను పెంపొందించుకోగలరు.

5. సాంకేతికత రంగంలో తెలుగు ప్రాధాన్యత గురించి అవగాహన పొందగలరు.

అన్నవరం సత్యవతీ దేవిప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) కాకినాడ

బి.ఏ ప్రథమ సంవత్సరం – సి.బి.సి.ఎస్ పాఠ్య ప్రణాళిక-

మైనర్ తెలుగు సెమిస్టర్- II కోర్స్-2

**ఆధునిక కవితా పరిచయం**

---

## అభ్యసన ఫలితాలు

1. వర్తమాన తెలుగు జీవనంలో ఒక భాగమైన ఆధునిక తెలుగు కవిత్వం తీరు తెన్నులను, సౌందర్యాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకుంటారు. దేశభక్తి, సామాజిక అసమానతల నివారణ, మానవతావాదం మొదలైన భావాలు పెంపొందుతాయి.

2. సున్నితమైన భాషను ఉపయోగిస్తూ, ఉత్తమభావాలను ప్రకటించే సామర్ధ్యాన్ని అందుకుంటారు. సమాజంలోని అసమానతలను కవిత్వం ద్వారా ఖండించడం, విభిన్న కవితా వస్తువులతో కవిత్వాన్ని రాయడం నేర్చు కుంటారు,

3. వ్యవహారికభాషలో సామాజిక చైతన్యాన్ని ప్రోత్సహించే కవిత్వం రాయడానికి ప్రేరణ పొందుతారు. ఆధునికకాలంలో కవితల్లోను, వస్తువులోను, భావంలోను వచ్చిన మార్పులను గ్రహించడం వల్ల కవిత్వ రచనా విధానం తెలుస్తుంది.

4. దీర్ఘ కావ్య ప్రక్రియను, రచనా విదానాన్ని అర్థం చేసుకుంటారు. శిల్పంలో స్వేచ్ఛను, భావప్రకటనలో వచ్చిన మార్పులను, సమాజానికి కావ్యభాష దగ్గర కావడాన్ని అవగాహన చేసుకుంటారు.

5. కవిత్వ రచనా విధానంలో అలంకారం, ప్రతీక, భావ చిత్రం ఉపయోగాన్ని తెలుసుకుంటారు. కవిత్వంలో ఉన్న వివిధ రకాల వాదాలను, భావ వ్యక్తీకరణను గ్రహిస్తారు.

**అన్నవరం సత్యవతీ దేవిప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) కాకినాడ**

**బి.ఏ ద్వితీయ సంవత్సరం – సి.బి.సి.ఎస్ పాఠ్య ప్రణాళిక- 2024-25**

**తెలుగు సెమిస్టర్- III మైనర్ పేపర్-2**

**ఆధునిక కావ్యం**

---

## అభ్యసన ఫలితాలు

1. అభ్యుదయ కవిత్వ ఉద్యమ నాయకునిగా శ్రీశ్రీ ఎందుకు గుర్తించబడ్డాడో తెలుసుకోగలరు.

2. తెలుగు సాహిత్యంలో అభ్యుదయ సాహిత్య ప్రత్యేకతను తెలుసుకుంటారు.

3. ఈ కవితా ఖండికల ద్వారా అభ్యుదయ కవిత్వ తాత్విక భూమికను, మార్క్సిజమ్ ప్రభావాన్ని అర్థం చేసుకుంటారు.

4. మహాప్రస్థానంలోని సామాజిక తాత్విక దృష్టిని గమనించగలరు.

5. అభ్యుదయ కవిత్వ అభ్యాసం వల్ల కవితా నిర్మాణ శక్తి పెంపొందుతుంది.

అన్నవరం సత్యవతీ దేవిప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) కాకినాడ

బి.ఏ ద్వితీయ సంవత్సరం – సి.బి.సి.ఎస్ పాఠ్య ప్రణాళిక- 2024-25

తెలుగు సెమిస్టర్- IV మైనర్ పేపర్-3

తెలుగు నాటకం - పాఠ్య ప్రణాళిక

---

## అభ్యసన ఫలితాలు

1. నాటక సాహిత్య ప్రాధాన్యతను అర్థం చేసుకోవడంతో పాటు ప్రముఖ నాటక కర్తల గురించి తెలుసుకుంటారు.

2. వీరగాథల పరిచయం ద్వారా స్థానిక వీరుల త్యాగాలను గుర్తిస్తారు.

3. ఈ పాఠ్యాంశం ద్వారా సత్య వైశిష్ట్యాన్ని కూడా గమనించగలరు.

4. చరిత్రను నాటకంగా ఎలా మలచాలో తెలుసుకుంటారు.

5. సమాజంలోని సమస్యలను అవగాహన చేసుకుంటారు. సమాజ లోపాల పూరణకు నాటకం దోహదపడే విధానాన్ని తెలుసుకుంటారు.

**అన్నవరం సత్యవతీ దేవిప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) కాకినాడ**

**బి.ఏ/బి.కామ్/బిఎస్సి ద్వితీయ సంవత్సరం – సి.బి.సి.ఎస్ పాఠ్య ప్రణాళిక- 2024-25**

**తెలుగు సెమిస్టర్- IV మైనర్ పేపర్-4**

**తెలుగులో బాల సాహిత్యం**

---

# అభ్యసన ఫలితాలు

1. బాలసాహిత్యం గురించి బాల సాహితీవేత్తల గురించి తెలుసుకోగలరు.
2. తెలుగులో ప్రసిద్ధ బాలగేయాలను తెలుసుకొని నేర్చుకోగలరు.
3. బాల కథా సాహిత్యాన్ని అవగాహన చేసుకోగలరు.
4. బుడుగు పాత్ర పరిచయం ద్వారా విశిష్ట బాల పాత్రలతో రచనలు చేసే సామర్థ్యం పెంపొందుతుంది.
5. శతక లక్షణాలను నేర్చుకోవడం ద్వారా శతక రచనా నైపుణ్యాన్ని పొందగలరు.